మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 50 మంగళవారం 22 - 07 - 2025 పేజీలు: 8 వెల: 4

## అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి



3లో..




# ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం

- ☐ మహిళలకు 'జీరో ఫేర్ టికెట్'
- ☐ మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ☐ ఈ పథకంతో ఏ రాష్ట్రాలకు ఎంత భారం పడుతుంది అనే అంశంపై అధికారులతో చర్చ

మన గళం, అమరావతి : ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు అమలు చేయనున్న ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకంలో మహిళలకు 'జీరో ఫేర్ టిక్కెట్' ఇవ్వాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎక్కడ నుంచి ఎక్కడకు ప్రయాణం చేస్తున్నారని ఇంకా ఉచిత ప్రయాణంతో ఎంత మేర వారికి డబ్బులు ఆదా అయ్యాయో అలానే 100 శాతం ప్రభుత్వం ఇస్తున్న రాయితీ వంటి వివరాలు టిక్కెట్‌లో పొందుపరచాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. సచివాలయంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. జీరో ఫేర్ టిక్కెట్ ఇవ్వడం ద్వారా ఎంత లబ్ది పొందారనే విషయం రాష్ట్రంలోని మహిళా ప్రయాణికుల అందరికీ సులభంగా తెలుస్తుందని సీఎం అన్నారు. ఇందుకు సంబంధించి సాఫ్ట్‌వేర్ సిద్ధం చేయాలని చెప్పారు. ఈ పథకం వల్ల ఆర్టీసీకి భారం కాకుండా ఇతర ఆదాయ మార్గాలు అన్వేషించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ఏ ఏ రాష్ట్రాలకు ఆర్థికంగా ఎంత భారం పడిందోనని అలానే



మన రాష్ట్రంలో ఎంత వ్యయం కానుందనే అంశాలపై సీఎం చర్చించారు. నిర్వహణా వ్యయం తగ్గించుకోవడం ద్వారా సంస్థను లాభాల బాట పట్టించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. లాభాల ఆర్జన విధానాలు, మార్గాలపై కార్యాచరణ




## ప్రపంచం దృష్టి ఇండియా ఆయుధాలపైనే

– ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

మన గళం, న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్‌తో మన దేశ సైనికుల సత్తా ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నేటి నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మీడియాతో మాట్లాడారు.

2 లో..

## ఈడీపై సుప్రీంకోర్టు ఆగ్రహం



– కర్ణాటక హైకోర్టు తీర్పుపై పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీం ధర్మాసనం

మన గళం, న్యూఢిల్లీ : సూర్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (ముడా) భూముల అక్రమ కేటాయింపుల కేసులో దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు సోమవారం తోసిపుచ్చింది. ఈ కేసుకు సంబంధించి కర్ణాటక హైకోర్టు తీర్పును ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్ ను పరిశీలించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ ల ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

2లో..

## ల్యాండ్ పూలింగ్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం



మన గళం, అమరావతి : రెండో విడత ల్యాండ్ పూలింగ్‌పై ఎవరూ అభ్యంతరం చెప్పలేదని.. ల్యాండ్ పూలింగ్‌పై వచ్చే కేబినెట్‌లో చర్చిస్తామని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. సబ్ కమిటీలో మాట్లాడిన తర్వాత ల్యాండ్ పూలింగ్‌పై ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. అమరావతి క్యాపిటల్ సిటీలో లీగల్, టెక్నికల్ సమస్యలు అన్ని పరిష్కరించామని తెలిపారు. ఇవాళ(సోమవారం, జులై 21) అమరావతిలో మంత్రి నారాయణ పర్యటించారు. రాజధానిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు. 360

2 లో..



## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం

మన గళం, న్యూఢిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశమయ్యాయి. ఈ సమావేశాల సందర్భంగా విపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు పలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, బీహార్ ఓటర్ జాబితాలపై తీర్మానాలు ఇచ్చారు. అదేవిధంగా ఇంటెలిజెన్స్ వైఫల్యాలు, టెర్రరిస్ట్‌లను ఇంత వరకూ అరెస్ట్ చేయకపోవడంపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు పహల్గాం

2 లో..




## రూ.20 ఇవ్వలేదని దారుణం..

– తల్లిని నరికి చంపిన కొడుకు

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: రోజురోజుకు యువత చెడిపోతున్నారు. మద్యం, మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలను అరికట్టేందుకు

2 లో..

## ఆధారాలు చూపించాం కాబట్టే కోర్ట్ రిమాండ్‌కు పంపింది

– ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుపై ఏపీ హోం మంత్రి వివరణ



మన గళం, అమరావతి :మద్యం కుంభకోణం కేసులో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుపై ఏపీ హోంమ ంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్య లు చేశారు. ఆధారాల్లేకుండా పోలీసు లు ఎవరినీ అరెస్టు చేయరని, ఆధా రాలు ఉంటే ఎవరినీ వదిలిపెట్టరని స్పష్టం చేశారు. న్యాయస్థానానికి తగిన ఆధారాలు చూపించాం కాబట్టే మిథున్ రెడ్డిని కోర్టు రిమాండ్ కు పంపించిందని చెప్పారు. ఈ మేరకు శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత ఈ వ్యాఖ్యలు చేశారు. కోర్టు ఆదేశాలను అందరూ

2లో..

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్ విడుదల



మన గళం, అమరావతి : గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదల చేశారు. 2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్ ప్రకటించారు. ఇటీవల అమరావతిలో జరిగిన రెండ్రోజుల గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా కూటమి ప్రభుత్వం ఈ డిక్లరేషన్ ప్రకటించింది. అమరావతిలో ఏడు సెషన్స్‌గా జరిగిన ఈ సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండీలు సహా 600 మంది నిపుణులు పాల్గొన్నారు. గ్రీన్

2లో..

## మేము జన సమీకరణ చేయలేదు



మన గళం, విజయవాడ : వైసీపీ అధినేత జగన్ పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన కేసులో మాజీ మంత్రి విడదల రజని ఈరోజు సత్తెనపల్లి పోలీసుల ఎదుట

2 లో..

# ప్రపంచం దృష్టి ఇండియా ఆయుధాలపైనే



వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆపరేషన్ సిందూ ర్‌లో మన సైనికులు వందశాతం లక్ష్యాలను సాధించినట్లు చెప్పారు. కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసినట్లు గుర్తు చేశారు. ఈ ఆపరేష న్‌తో మన సైనిక సామర్థ్యం, గొప్పతనం ప్రపంచం మొత్తం చూసింద న్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా మేడిన్ ఇండియా ఆయుధాల గురించే మాట్లాడుతోం దన్నారు. ఉగ్రవాదాన్ని, నక్సలిజాన్ని నిర్మూలించేందుకు తగిన చర్యలు తీసుకుం టున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్' విజయం గురించి మన దేశ ఎంపీలు ప్రపంచంలోని వివిధ దేశాల్లో పర్యటించి వివరించా రని మోదీ గుర్తు చేశారు. పాక్ దుష్ట చర్యలను అంతర్జాతీయంగా ఎండగట్టినట్లు చెప్పారు. తుపాకు లు, బాంబులు ఉన్నా మన రాజ్యాంగం ముందు నిలబడలేక పోయాయని స్పష్టంచేశారు. ఈ వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో 'ఆపరేషన్ సిందూర్' విజయంపై వేడుక చేసుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. దేశ ప్రయోజ నాల విషయంలో రాజకీయ పార్టీలూ, ప్రతీ ఒక్కరూ ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా అంతరిక్ష యాత్ర గురించి కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. శుభాన్షు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి రావడంపై మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌లో మన జాతీయ జెండా ఎగరడం దేశ ప్రజలందరికీ గర్వకారణం అని కొనియాడారు. ఇక రైతుల జీవనోపాధి, దేశ ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధారపడి ఉందన్నారు.

# ఈడీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

చేసింది. భూముల అక్రమ కేటాయింపుల వ్యవహారంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య బీఎం పార్వతి, రాష్ట్ర మంత్రి సురేశ్ లకు జారీ చేసిన సమన్లను హైకోర్టు కొట్టివేసిందని ఈడీ గుర్తుచేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఈడీ దాఖలు చేసిన పిటిషన్ ను పరిశీలిస్తూ.. ఈ వ్యవహారంలో ఈడీ రాజకీయ పోరాటం చేస్తోందని సుప్రీం ధర్మాసనం విమర్శించింది. ఇది ముమ్మాటికీ అధికార దుర్వినియోగం కిందకే వస్తుందని వ్యాఖ్యానించింది. పిటిషన్ పరిగణనలోకి తీసుకోవడంలేదని స్పష్టం చేసింది. ఈడీని రాజకీయ పోరాటాలకు ఎందుకు ఉపయోగిస్తున్నారంటూ న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ కేసు విచారణకు స్వీకరించడంపై సీజేఐ బెంచ్ అయిష్టత వ్యక్తం చేసింది.

# రూ.20 ఇవ్వలేదనిదారుణం..

ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. కొందరు అక్రమ రవాణా దారులు మాత్రం పోలీసులు, అధికారుల కళ్లు గప్పి వాటిన గుట్టుగా విక్రయిస్తున్నారు. ఇలా అడ్డదారిలో దొరికే డ్రగ్స్‌ను వాడుతూ వాటికి బానిసలవుతున్న యువత తమ జీవితాలను పాడుచేసుకోవడంతో పాటు ఇతరుల జీవితాలను కూడా ఆగం చేస్తున్నారు. తాజాగా హర్యానా రాష్ట్రంలోని నుహ్ జిల్లాలో ఇలాంటి ఘటనే వెలుగు చూసింది. డ్రగ్స్‌కు బానిసైన ఒక కొడుకు రూ.20 ఇవ్వలేదని కోపంలో గొడ్డలితో తల్లిని అతి కిరాతకంగా నిరికి హత్య చేశారు. ఘటనపై కేసు నమెదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసలు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ సంఘటన శనివారం నుహ్ జిల్లాలో జరిగింది. జైసింగ్‌పూర్ గ్రామానికి చెందిన ముబారక్, రజియా దంపతులకు కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరిద్దరికి ఒక కుమారుడు కూడా ఉన్నాడు. అయితే నాలుగేళ్ల క్రితం రజియా భర్త మరణించాడు. దీంతో రజియా కుమారుడు జింషెడ్ మాదకద్రవ్యాలకు బాలనిసయ్యాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి రూ.20 ఇవ్వాలని తల్లి రజియాను అడిగాడు. అందుకు తల్లి రజియా నిరాకరించడంతో ఆగ్రహించిన కుమారుడు జింషెడ్.. ఇంట్లోని ఉన్న గొడ్డలి తీసుకొని తల్లిపై దాడికి పాల్పడ్డాడు. కుమారుడి దాడిలో తీవ్రంగా గాయపడిన రజియా అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. అయితే తన తల్లిని చంపిన తర్వాత, జంషెడ్ రాత్రంతా అదే ఇంట్లో పడుకున్నాడు. ఉదయం ఇంట్లో అతన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడు జింషెడ్‌ను అదుపులోకి తీసుకున్నారు. తల్లి రజియా మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. ఘటనపై కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ల్యాండ్ పూలింగ్‌పై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

కిలోమీటర్ల ట్రంక్ రోడ్లకు టెండర్లు పిలిచామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే, మంత్రుల బంగ్లాలు పరిశీలించామని చెప్పారు మంత్రి నారాయణ. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు 12 టవర్లు కేటాయించామని, మొత్తం 288 అపార్టుమెంట్లు అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఆలిండియా సర్వీస్ అధికారులకు ఆరు టవర్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్ దాదాపు పూర్తయిందని, నాన్ గెజిటెడ్ అధికారుల టవర్ల నిర్మాణం కూడా దాదాపు పూర్తయిందని వెల్లడించారు. హ్యాపీనెస్ట్‌లో ఆరు టవర్లు ఏర్పాటు అవుతున్నాయని వివరించారు. వచ్చే మార్చ్ 31వ తేదీ లోపు ఆయా నిర్మాణాలు పూర్తి కావాలని అధికారులని ఆదేశించారు మంత్రి నారాయణ. ఆలిండియా సర్వీసు అధికారుల టవర్లు ఈ ఏడాది డిసెంబర్‌లోగా పూర్తి అవుతాయని, ఐకానిక్ టవర్ డిజైన్‌లు కూడా దాదాపు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. ఇవాళ నార్మన్ ఫోస్టర్ బృందం అమరావతికి వస్తారని.. వారితో ఐకానిక్ టవర్ డిజైన్లపై చర్చిస్తామని తెలిపారు. 75 కంపెనీలకు భూ కేటాయింపు జరిగిందని, డిసెంబర్ చివరిలోగా అన్ని పనులని పూర్తి చేసి ప్రారంభిస్తామని చెప్పారు.

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం

ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారిగా ఉభయ సభలు సమావేశమయ్యాయి. దీంతో సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఇండియా కూటమి నేతృత్వంలోని విపక్షాలు ఇప్పటికే వ్యూహరచన చేశా యి. అధికార కూటమి కూడా ప్రతిపక్షాలను ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధంగా ఉంది. నేటి నుంచి ఆగస్టు 21 వరకు దాదాపు 21 రోజులపాటు జరుగనున్న ఈ సమావేశాలు వాడీవేడిగా కొనసాగే అవకాశాలున్నాయి. మరోవైపు ఈ సమావేశాల్లో ఏడు పెండింగ్ బిల్లులతోపాటు 8 కొత్త బిల్లులను ప్రవేశపెట్ట డానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు, జియోహెరిటేజ్ సైట్స్, జియో రెలిక్స్ (సంరక్షణ, నిర్వహణ) బిల్లు, మైన్స్ అండ్ మినరల్స్ (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు, నేషనల్ యాంటీ డోపింగ్ (సవరణ) బిల్లు, మణిపూర్ వస్తు సేవల పన్ను (సవరణ) బిల్లు వంటివి ఇందులో ఉన్నాయి. వీటితోపా టు ఇన్‌కం ట్యాక్స్-2025 బిల్లును కూడా కేంద్రం ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు సిటింగ్ న్యాయ మూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మను అభిశంసించే తీర్మానం కూడా ఈ సమావేశాలలోనే పార్లమెంటు ముందుకు రానుంది.



**– విమాన ప్రమాదంపై పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి కీలక ప్రకటన!**


జూన్ 12న గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనపై సోమవారం రాజ్యసభలో వీడీవేడీగా చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ఘటనపై కేంద్ర పౌరవి మానానయాన శాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ప్రమాద ఘటనపై ఇప్పటికి కేవలం ప్రాథమిక నివేదిక మాత్రమే వచ్చిందని.. దాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇన్వెస్ట్‌గేషన్ టీమ్ నుంచి తుది నివేదిక వచ్చన తర్వాత ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలుస్తాయని ఆయన చెప్పారు. అనవసరంగా ఈ ఘటనపై కొన్ని విదేశీ మీడియాలు తప్పుడు సమాచారాన్ని ప్రచా రం చేస్తున్నాయని ఆయన రోపిం చారు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు తమ సొంత అభిప్రాయాలు చెప్పడం సరికాదని కేంద్రమంత్రి మండిపడ్డారు. అంతే కాకుం డా ప్రమాద ఘటనపై నిబంధనల ప్రకారమే దర్యాప్తు జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. అంతర్జాతీయ ప్రొటోకాల్ ప్రకారమే దర్యాప్తు కొనసాగుతున్నట్టు తెలిపారు. ప్రాథమిక నివేదిక ప్రకా రం.. బ్లాక్‌బాక్స్ దెబ్బతిన్నా డేటాను రిట్రీవ్ చేసినట్టు ఆయన తెలిపారు. ఈ ప్రమాదం తర్వాత స్వదేశంలో బ్లాక్‌బాక్స్‌ను తొలిసారిగా డీకోడ్ చేయగలిగామని కేంద్రమంత్రి వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరకుండా తగిన చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి తెలిపారు.

# ఆధారాలు చూపించాం కాబట్టే కోర్ట్ రిమాండ్ కు పంపింది

గౌరవించాలని వ్యాఖ్యానించారు. మిథున్ రెడ్డి అరెస్టుపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలను మంత్రి తోసిపుచ్చారు. ఏమైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలని సూచించారు. ఈ కేసులో ప్రొసీజర్ మేరకు పోలీసులు చర్యలు తీసుకుంటారని చెప్పారు. కాగా, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో మూడు సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్లు పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు త్వరలో ప్రతీ జిల్లాకు ఓ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని వివరించారు. అదేవిధంగా.. రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గం, ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. మొత్తంగా రాష్ట్రంలో లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రతీ పోలీసుస్టేషన్ కు రెండు డ్రోన్లు అందిస్తామని హోంమంత్రి అనిత వివరించారు.

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్ విడుదల

హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి ప్రయోగాలు, సాంకేతికత, పెట్టుబడులపై చర్చలు జరిగాయి. భారత్‌లో స్వచ్ఛమైన ఇంధనాల ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు విధివిధానాలు రూపొందించేలా ఈ డిక్లరేషన్ ప్రకటించారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే డిక్లరేషన్ ముఖ్య ఉద్దేశ్యం. 2027 నాటికి 2 గిగావాట్లు, 2029కి 5 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ల తయారీ లక్ష్యంగా చేసుకుంది ఏపీ సర్కార్. 2029 నాటికి ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలని నిర్ణయించింది. అదే ఏడాది నాటికి కిలో హైడ్రోజన్ గ్యాస్ రూ.460 నుంచి రూ.160కి తగ్గించేలా కార్యాచరణ రూపొందించారు. 2029 నాటికి 25 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ పంపిణీకి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయాలని ప్రణాళిక చేశారు.



# మేము జన సమీకరణ చేయలేదు



విచారణకు హాజర య్యారు. విచారణ అనంతరం రజని మాట్లాడుతూ... జగన్ పర్యటనకు జన సమీకరణ చేశామని కేసులు పెట్టారని తెలిపారు. తాము జన సమీకరణ చేయలేదని... జగన్ పర్యటకు వస్తున్నారని తెలిసి ప్రజలు వారంతట వారే తరలి వస్తున్నారని చెప్పారు. జనం గుండెల్లో జగన్ ఉన్నారని... ప్రత్యేకంగా జన సేకరణ చేయాల్సిన అవసరం లేదని అన్నారు. జగన్ పర్యటనకు అనేక ఆంక్షలు పెట్టారని రజని అన్నారు. పోలీసుల ద్వారా పర్యటనను అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. చంద్రబాబు పాలనలో మోసపోయామని జగన్ కు ప్రజలు చెబుతున్నారని అన్నారు. ఏడాది కాలంగా వైసీపీ నేతలను, కార్యకర్తలను వేధిస్తున్నారని విమర్శించారు. మిథున్ రెడ్డిపై కూడా తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేశారని మండిపడ్డారు. జగన్ చుట్టూ ఉన్న వారందరినీ అరెస్ట్ చేయాలని చూస్తున్నారని విమర్శించారు.

# ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం

రూపొందించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులు మాత్రమే కొనుగోలు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్నవాటిని ఎలక్ట్రికల్ బస్సులుగా మారిస్తే నిర్వహణా వ్యయం తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. ఇందుకు అవసరమయ్యే విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపోల్లోనూ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే అంశంపైనా అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని సమర్థంగా అమలు చేసేందుకు ఆర్టీసీ సన్నద్ధమవుతోంది. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ నెరవేర్చడంలో భా గంగా ఆగస్టు 15 మహిళలకు ఉతిక ప్రయా ణం పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన దృష్ట్యా దీన్ని అమలు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు సంస్థ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ అధ్యక్షతన ఏపీఎస్ ఆర్టీసీ పాలక మండలి ఇటీవల సమావేశమైంది. విజయవాడలోని ఆర్టీసీ కేంద్ర కార్యాలయంలో జరిగిన భేటీకి ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్లు, ఈడీలు, సహా బోర్డు సభ్యులుగా ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లోని ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




ఆర్టీసీకి సంబంధించి పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తీర్మానాలు చేశారు.

# అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన పేర్ని నాని

మన గళం, అమరావతి : ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణను రేపటికి వాయిదా వేసిన హైకోర్టు వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఈనెల 8న పామర్రులో చేసిన వ్యాఖ్యలు కలకలం సృష్టించాయి. రప్పా రప్పా అని చెప్పడం కాదు... రాత్రికి రాత్రి చేసేయాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలతో దుమారం రేగింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఆయన వ్యాఖ్యానించారని ఆరోపిస్తూ రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఆయనపై కేసులు నమోదయ్యాయి. తనను అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నాయనే ఆలోచనతో ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆయన విన్నపాన్ని తోసిపుచ్చిన హైకోర్టు తదుపరి విచారణను రేపటికి (జులై 22) వాయిదా వేసింది. ఈ క్రమంలో పేర్ని నాని అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్టు తెలుస్తోంది. పేర్ని నాని కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. రేపటి హైకోర్టు విచారణ అనంతరం ఆయన వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# చదువు ఘనంగా... వసతులు ఘోరంగా!




- శిథిలావస్థకు చేరిన భవనాలు
- డార్మెంట్స్ రెండు.... మూడొందల మంది విద్యార్థులు
- నేలపైనే విద్యార్థుల చదువులు
- దుర్వాసన తో నిరుపయోగంగా బాత్ రూమ్స్
- ఉప్పునీరే తాగునీరు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో ప్రతిభ వంతులైన విద్యార్థుల ను తయారు చేస్తున్న సరస్వతి నిలయం చిన్న టేకూరు డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ఈ కళాశాలలో చదవడానికి విద్యార్థులు పోటీపడుతారు. ఇక్కడ చదువు చాలా బాగా చెపుతారని, ఇక్కడ చదివిన ప్రతి విద్యార్థులు గొప్పగా చెప్పుతారు. ఇక్కడ విద్యార్థులు కల్పిస్తున్న వసతులు మాత్రం ఘోరంగా ఉన్నాయి. ఇక్కడ ఇంటర్ ఎంపీసీ, బైపీసీ గ్రూపులు ఉన్నాయి, మొత్తం విద్యార్థులు సుమారు 320 మంది ఉంటారు. ఎంపీసీ, బైపీసీ గ్రూపుల విద్యార్థుల డార్మెంట్ల లో ఎలాంటి వసతులు కల్పించకుండా ఉంచారు. దీంతో అక్కడ పరిస్థితి భయానకంగా కనిపిస్తుంది. డార్మెంట్స్ పరిస్థితి అధ్వానంగా దర్శనమిస్తుండగా.. మేమేమీ తక్కువ కాదు అన్నట్లు గా తరగతి గదులలో నేల పైనే చదువులు కొనసాగు తున్నాయి దీంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యం కు గురవుతున్నారు. ఇది ఇలా ఉండగా విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన బాత్ రూం లు శుభ్రత కు నోచుకోకుండా దుర్వాసన తో నిరుపయోగంగా మారాయి. ఇంటర్మ్యా చదువుతున్న విద్యార్థులకు బెంచెస్ ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులు నేలపై కూర్చోలేక తీవ్ర నడుము నొప్పులతో బాధపడుతున్నారు. ఇది ఇలా ఉండగా విద్యార్థుల కు ఈ వసతి గృహంలో అందిస్తున్న తాగునీరు ఉప్పునీరు కావడంతో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి రోజు రోజుకి క్షీణిస్తుంది. ప్రభుత్వ వసతిగృహాల నిర్వహణ కోసం, కేటాయిస్తున్న నిధులు ఎక్కడికి వెళ్తున్నాయా ఉన్నతాధికారులు విచారణ తెరపాలి. చిన్నటేకూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వసతిగృహంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ బడులు... ప్రైవేట్ బడులకు దీటుగా తీర్చిదిద్దుతామని... ప్రభుత్వ పాఠశాలల్లో సీట్లు ఫుల్ అనే బోర్డు పెట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని పేర్కొంటున్నారు. మరి నారా లోకేష్ చిన్న టేకూరు లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల పై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది



# ఫుట్‌పాత్‌లు ఎవరి కోసం ?

- వ్యాపరులపరమైన వైనం
- పాదచారులకు తప్పని ఇబ్బందులు... పట్టించుకోని అధికారులు



మనగళం, కర్నులు సిటీ : కర్నూలు నగరంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. వాహనాల వాడకం పెరగడం, రోడ్లు ఇరుకుగా ఉండడంతో నగరం ట్రాఫిక్ సమస్య ఎక్కువైంది. ఇది చాలదన్నట్లుగా ఫుట్‌పాత్ లు చిరు వ్యాపారులు ఆక్రమించడంతో రోడ్లు కుదించుకపోయాయి. ప్రత్యేకించి ప్రధాన కూడళ్లలో ముందుకు వెళ్లలేం... వెనక్కు రాలేం అన్నట్లుగా ఉంది పరిస్థితి. కర్నూలు మెడికల్ కాలేజీ ఎదుట (ప్రభుత్వ ఆసుపత్రి మరియు కలెక్టరేట్ వెళ్ళే దారి)ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఫుట్‌పాత్ నిజంగా పాదచారుల కోసమా లేక వ్యాపారుల కోసమా అనేది ఇప్పుడు స్థానిక ప్రజలకు తలెత్తిన సందేహం. నగర అభివృద్ధిలో భాగంగా వేలాది రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ ఫుట్‌పాత్ ఇప్పుడు తన అసలైన ఉద్దేశాన్ని కోల్పోయాయి. చిన్నచిన్న వ్యాపారాల కేంద్రంగా మారింది. టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు, మొబైల్ షాపులు, ఫాస్టఫుడ్ ఇలా నానా రకాల వ్యాపారాలు ఈ ఫుట్‌పాత్‌లపై వెలిశాయి. ఫుట్‌పాత్‌లపై అక్రమంగా షెడ్లు కూడా నిర్మించినా పట్టించుకునే నాథుడు కరువయ్యారు. అక్కడ తినడానికి వచ్చిన వాళ్ళు వాహనాలు రోడ్డు మీద ఎలాపడితే అలా నిలిపివేస్తున్నారు. దీంతో పాదచారులకు నడవడానికి మార్గం లేక రోడ్డు మధ్యలో నడవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇది మరింత ప్రమాదానికి ఆహ్వానం పలుకుతుంది. ముఖ్యంగా ట్రాఫిక్ ఎక్కువగా ఉండే కాలేజీ, ఆసుపత్రి ప్రాంతంలో ఈ పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పాదాచారులు కోరుతున్నారు.



# అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

– ప్రజల సమస్యలను ఓపిక తో విని పరిష్కారాన్ని చూపించాలి – జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బ



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని, ప్రజల సమస్యలను ఓపిక తో విని పరిష్కారాన్ని చూపించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. అధికారులు ప్రజలతో ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు అనే అంశం పై ఐవిఆర్ఎస్ ద్వారా తీసుకున్న సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో సి.బెలగల్, గోనెగండ్ల, కోడుమూరు, నందవరం, వెల్దుర్తి , గూడూరు మండలాల తహసిల్దార్ ల కు సంబంధించి నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిందన్నారు. అధికారులు ప్రజలతో ఓపికతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేసి, వారి నుండి సానుకూల స్పందన పొందాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు సమీక్ష నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 12, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, కర్నూలు ఆర్డీఓ వద్ద 6, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి వద్ద 2, కార్మిక శాఖ, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, స్కిల్ డెవలప్మెంట్ , కర్నూలు మున్సిపల్ కమిషనర్, డి ఆర్ డి ఓ పిడి, హౌసింగ్ పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్నాయని, వాటిని గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే అర్జీలు రీ ఓపెన్ లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం




మనగళం, కర్నూలు కలెక్టరేట్ : విద్యారంగ సమస్యను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ విమర్శించారు. ఈ మేరకు సోమవారం కర్నూలు కలెక్టరేట్ ఎదుట పీడీఎస్ యూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న రూ. 6400 కోట్ల ఫీజు రీయింబర్సుమెంట్స్, స్కాలర్షిప్లు నేటి వరకు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్ర చట్టం పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పుస్తకాల పేరుతో లక్షల వ్యాపారం చేస్తున్న వారిపై నేటి వరకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు అద్దభవనాల్లో ఆకలి కేకలతో ఆలమటిస్తున్నారని, తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మెటిక్, మెస్ చార్జీలు పెంచాలని, హాస్టల్ విద్యార్థులకు శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాడు యువగలం పాదయాత్ర సందర్భంగా విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని అన్నారు. ప్రధానంగా రాష్ట్రంలోని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 25న విజయవాడ నగరంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న విద్యారంగా సంస్థలు పరిష్కరించాలని కోరుతూ పెద్ద ఎత్తున ధర్నాను నిర్వహించబోతున్నామని, విద్యార్థులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షాహీద్, జిల్లా సహాయ కార్యదర్శి కె. సోమశేఖర్ మర్రిస్వామి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకాయపల్లె రోడ్డు నిర్మాణం చేపట్టాలి




మనగళం, కర్నూలు సిటీ : సీపీఎం ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో జోహారాపురం నుండి వెంకాయ పల్లె వరకు రోడ్డును, ఇరువైపుల కాలువలను నిర్మించాలని కోరుతూ నగర కమిటీ సభ్యులు మైమూద్ అధ్యక్షతన కలెక్టర్ ఆఫీస్ ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకురాలు నిర్మలమ్మ, ఓల్డ్ సిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, నగర కార్యవర్గ సభ్యులు విజయ రామాంజనేయులు, కార్యదర్శి నాగరాజు మాట్లాడారు. జోహారాపురం నుండి వెంకాయపల్లెకు వెళ్లే రోడ్డు నరకానికి రహదారిలా ఉందని, బాటసారులు నడవలేని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రోడ్డుని నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కర్నూలు నగర కార్పొరేషన్ లో మొదటి సభ్యుడైన మేయర్ దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని ఆరోపించారు. ఈ దారిలోని ఇందిరమ్మ కాలనీ, బీడీ వర్కర్స్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, మజుందార్ నగర్,మణికంఠ హెూమ్,కాలనీల ప్రజలతోపాటు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. అలాగే హిందువులఇష్టదైవం ఎల్లమ్మ తల్లి గుడి ఉందని, రాకపోకలకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి సర్కార్ పెద్దలు స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆందోళనలు తవ్రం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు, కరీం, శివారు ప్రాంత కాలనీల ప్రజలు, శ్రీరాములు,మధు,అన్వార్, సఫీ,రాంసింగ్, సురేష్, బాలు, బిచపల్లి, నగేష్, వెంకటేష్, నాగన్న, శివ, అయ్యన్న,రాము, మౌలాలి,కృష్ణ, ఎర్రమల, ప్రవీణ్, మాసుమ్,సుధాకర్, మద్దయ్య, రమేష్, వీరేష్,శేఖర్ మద్దిలేటి, మా బాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించాలి



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పరిష్కారానికి చట్టపరిధిలో అవసరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 21 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈ లీల ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

– వచ్చిన అర్జీల్లో కొన్ని..


1. 19వ వార్డు పరిధిలోని చంద్రశేఖర్ నగర్ లో డ్రైనేజీ కాలువలు నిర్మించాలని స్థానికుడు బి.శ్రీనివాసరావు కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.
2. నెహ్రూ నగర్ నందు ఎక్కువ ఎత్తులో ఉన్న డ్రైనేజీ కాలువను సరి చేయలని స్థానికులు అమీర్, హైదర్, కోరారు.
3. 43వ వార్డు ఇందిరా గాంధీ నగర్ నందు శిథిలావస్థలో ఉన్న డ్రైనేజీ కాలువలు పునః నిర్మించాలని తేదేపా బూత్ ఇంచార్జులు సురేష్, ఈశ్వర్, ఏసు కోరారు.
4. 19వ వార్డు రాంప్రియా నగర్ నందు తమ నివాసాల వద్ద 15 సెంట్లలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని స్థానికులు ప్రవీణ్ రెడ్డి, గుర్రప్ప కోరారు.
5. 19వ వార్డు సుద్దవాగు ఆనుకుని ఉన్న దేవాలయ సమీప ప్రాంతాల్లో చెత్తాచెదారం లేకుండా చూడాలని సమీప కాలనీవాసులు శ్రీరాములు, పుల్లయ్య తదితరులు విన్నవించారు.
6. బుధవారపేట మారెమ్మ గుడి సమీపంలో తాగునీటి పైప్‌లైన్ ద్వారా సక్రమంగా రావడం లేదని, పరిశీలించి నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ ప్రతినిధులు పేరపోగు నరేష్, సురేష్, లక్ష్మీదేవిని కోరారు.
7. 29వ వార్డు రాందాస్ నగర్ నందు సిసి డ్రైన్ నిర్మించాలని స్థానికులు జి.బిందు, విశ్వేశ్వర ఆచారి, దిలిప్ కుమార్ రెడ్డి విన్నవించారు.

# ఉర్దూ హైస్కూల్ తరగతి గదుల నిర్మాణం పూర్తి చేయాలి

మనగళం, కల్లూరు: కర్నూలు నగర పరిధిలోని 32 వార్డు ముజఫర్ నగర్ లో జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో గత ప్రభుత్వంలో తరగతి గదుల నిర్మాణం ప్రారంభించిందని, వెంటనే పూర్తి చేయించాలని కోరుతూ సీపీఎం నాయకులు కె సుధాకరప్ప, పాఠశాల కమిటీ చైర్మన్ యస్ ముక్తి యార్ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషాకు వినతిపత్రం సమర్పించారు. పాఠశాలలో దాదాపు 200 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారని, తరగతి గదులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు కలెక్టర్ కు తెలిపారు. విద్యార్థులు వరండాలో చెట్ల క్రింద కూర్చోవలసి వస్తుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం నిధులు లేవని ప్రభుత్వం విడుదల చేసిన వెంటనే నిర్మాణం పూర్తి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

## సేంద్రియ ఎరువుల వాడకాన్ని అలవర్చుకోవాలి

మనగళం, నంద్యాల: సేంద్రియ ఎరువుల వాడకాన్ని రైతులు అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. జిల్లాలో అధిక మోతాదులో ఎరువుల వినియోగం ద్వారా భూసారం తగ్గిపోతుందని అందుకు ప్రత్యామ్నాయంగా పచ్చి రొట్టె వినియోగం ద్వారా భూసారం పెరిగి ఎరువులు ఖర్చు తగ్గుతుందన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పచ్చి రొట్టె పైర్ల వాడకానికి సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువులు, పురుగుమందు వాడకాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వీటి వలన కలిగే ఆరోగ్య సమస్యలను రైతులకు వివరించి చైతన్య పరచాలన్నారు. అదేవిధంగా పంటమార్పిడి ప్రయోజనాలను రైతులకు వివరించాలని చెప్పారు. జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులు తొందరపడి ఎక్కువ బ్యాగుల కొనుగోలు చేయొద్దన్నారు. అనంతరం పిచికారీ మందులను రైతులకు కలెక్టర్, జేసి అందజేశారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# "మోసం" చంద్రబాబు నైజం



మనగళం, కల్లూరు అర్బన్ : ప్రజలను మోసం చేయడం సీఎం చంద్రబాబు నైజమని పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి విమర్శించారు. కర్నూలు నగర పరిధిలోని 33వ వార్డు లో సోమవారం చంద్రబాబు షూరిటీ ౦ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా కాటసాని ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. కూటమి సర్కార్ చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వంలో కరెంట్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయి అని ప్రజలు తెలిపారు. నిత్యవసర వస్తువులు ధరలు పెరిగిపోయాయి అని ప్రజలు వాపోయారు. ఈ సందర్భంగా కాటసాని మాట్లాడుతూ ఎవరిని అడిగిన కూడా సంక్షేమ పథకాలు అమలు కావడం లేదంటున్నారని, కూటమి పెద్దలు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. కొందరు తమకు పింఛన్ రావడం లేదంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మాయమాటలతో మభ్యపెట్టి గద్దెనెక్కిన చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను ప్రజలు గమనించాలని గుర్తు చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన క్యూఆర్ కోడ్ ను ప్రజలతో స్కాన్ చేయించారు. చంద్రబాబు చేసిన మోసాలను తెలుసుకోవాలని, రాబోయే కాలంలో కూటమి సర్కార్ కు గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా కాటసాని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో 33 వ కార్పొరేటర్ నరసింహులు, 32వ వార్డ్ కార్పొరేటర్ సాన శ్రీనివాసులు, 29వ వార్డు కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి, 28వ వార్డు కార్పొరేటర్ నారాయణరెడ్డి, నాయకులు రంగప్ప, జగదీష్, సంపతి సుబ్బారెడ్డి, వీరేంద్ర, రఘునాథ్ రెడ్డి, బెక్కం మహేష్ రెడ్డి, లక్ష్మి రెడ్డి, ఇలియాస్, లోక రాజు, ఇస్మాయిల్, వెంకటస్వామి, పెద్దపాడు శ్రీధర్ రెడ్డి, పందిపాడు శివ శంకర్ రెడ్డి, ఎద్దుల శివారెడ్డి, అచ్చిరెడ్డి, పుల్లారెడ్డి, మధు, మిద్దూరు శ్రీనివాసులు, తిరుపాల్, పెద్దన్న, మంచాల సుధాకర్ రెడ్డి, ధనుంజయ ఆచారి, పల్లె మధుమోహన్ రెడ్డి, తిరుమలేష్ గౌడ్, గోపి, కేశవ, లక్ష్మీపతి, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవాలి, పిఆర్సీ, పెండింగ్ డి ఎ లు మంజూరు చేయాలి





మన గళం, డోన్, ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవాలని లేకపోతే ఉపాధ్యాయుల ఉనికే ప్రమాదంలో పడబోతోందని యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి అన్నారు. నేడు డోన్ మండలం యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం చిన్న మల్కాపురం నందు యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను వదిలి వలస పోతున్నారని, గత ప్రభుత్వం చేసిన సంస్కరణల వలన ఈ గతి ఏర్పడిందని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులను కలిసి విద్యార్థులను ప్రోత్సహించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. . పాఠశాలలలో తెలుగు , ఇంగ్లీష్ మీడియం లను సమాంతరంగా నడపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులకు పెండింగ్ డి ఎ లు మంజూరు చేసి, పిఆర్సీ కమిటీ వేయాలని , 3సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవ్ బిల్లులు వేయాలని డిమాండ్ చేశారు. ఈరోజు జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమం మల్కాపురం, వలసల, ఎర్రగుంట్ల, కమలాపురం, కన్నపుకుంట, ధర్మవరం, గోసానిపల్లె, చింతలపేట, కొచ్చెరువులలో దాదాపు 65మంది ఉపాధ్యాయులతో యూటీఎఫ్ సభ్యత్వాలు నమోదు చేశారన్నారు. ఈ సందర్భంగా ఇటీవలే గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి ని కొచ్చెర్వు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సురేష్ బెనర్జీ మరియు ఉపాధ్యాయులు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు బివై సుబ్బారాయుడు, మండల అధ్యక్షుడు లక్ష్మీ నాయక్, గౌరవాధ్యక్షులు సుసాన్, జిల్లా నాయకులు ప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా మారిన సున్నిపెంట రోడ్లు



మనగలం : శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామంలో స్టోర్ సెంటర్, బస్టాండు, వెస్ట్రన్ కాలనీ ప్రతి ఒక్క ప్రదేశాలలో ప్రధాన రహదారులన్నీ అడుగడుగున గోతులతో అధ్వానంగా మారడంతో ప్రమాదాలకు నిలయంగా మారాయి. ద్విచక్ర వాహనాలు, పెద్ద వాహనాలు రాకపోకలు చేసేవారికి నరకం చూపిస్తున్నాయి. వాహనం వినియోగదారులు టైర్లు, సస్పెన్షన్ మొదలైనవి దెబ్బతింటున్నాయని వాపోతున్నారు. ద్విచక్ర వాహనాలు ప్రతినిత్యం ప్రమాదాలకు గురవుతున్నాయి. వర్షం కురిస్తే రోడ్లపై ఏర్పడిన గోతులలో నీరు ఉండటంతో గోతులు కనిపించక వాహనాలు గోతులలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. కనీసం నడిచి వెళ్లేందుకు వీలు లేని పరిస్థితులలో రోడ్లు ఉన్నాయి. గత ప్రభుత్వం ప్రధాన రహదారుల మరమ్మత్తులు పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రమాదాలు జరగకుండా రోడ్ల మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.






## పంచాయతీలకు స్టాంప్ డ్యూటీ నిధులు విడుదల చేయండి



మనగళం, కలెక్టరేట్: గ్రామ పంచాయతీలకు స్టాంప్ డ్యూటీ ద్వారా నిధులు విడుదల చేయాలని కోరుతూ సోమవారం పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ లు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మీడియాతో బిర్రు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు మండలంలోని గ్రామ పంచాయతీలకు గత రెండు సంవత్సరాల నుంచి రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా రావలసినటువంటి స్టాంపు డ్యూటీ రాలేదన్నారు. ఆ నిధులు రానందువల్ల గ్రామాలలో ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, శానిటేషన్ ,లైటింగ్ మొదలైనవి కల్పించలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కలెక్టర్ కి వివరించామన్నారు. ఈ నిధులు విడుదల చేసి మా గ్రామీణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి అవకాశం కల్పించాలని కలెక్టర్ ను కోరామని చెప్పారు. స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే జిల్లా పంచాయతీ అధికారి, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను పిలిచి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు. కార్యక్రమంలో దిన్నదేవరపాడు సర్పంచ్ మాధవస్వామి , ఈ తాండ్రపాడు సర్పంచ్ బాలపీర, పడిదంపాడు సర్పంచ్ డి. లావణ్య, నందనపల్లె సర్పంచ్ కె. మధు, గార్గేపురం సర్పంచ్ సోమేశ్వరమ్మ, ఉల్చాల సర్పంచ్ సాగర్, నిడ్జూర్ సర్పంచ్ కె.మాధవి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ లో కాలనీ డ్రైనేజీ కాలువ నిర్మాణం తగదు



మనగళం, వెల్దుర్తి: వెల్దుర్తి ప్రభుత్వ బాలుర పాఠశాలలో గ్రామానికి సంబంధించిన డ్రైనేజీ కాలువ నిర్మాణం తగదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న హెచ్చరించారు. వెల్దుర్తి ప్రభుత్వ బాలుర పాఠశాలను సోమవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించారు. గతంలో ఇక్కడే కాలువ ఉందంటూ విద్యార్థుల వంట గదుల పక్కన డ్రైనేజీ వెళ్లడానికి కాలువలను తవ్వేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, చిన్నారులు ఆరోగ్యంతో చెలగాటం తగదన్నారు. అధికారులు స్పందించి డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయకుండా అడ్డుకోవాలని, లేని పక్షంలో తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కార్తీక్, పవన్, మహమ్మద్ బాషా, షరీఫ్ శీను తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పట్టాదారు పాసుబుకుల తయారీ ముఠా అరెస్టు



మనగళం, సంజామల: నకిలీ పట్టాదారు పాసుబుకుల తయారీ ముఠాను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ పర్యవేక్షణలో సీఐ హనుమంత నాయక్ ముగ్గురు నిందితులు సాయబోయిన ఉపేంద్ర, ఈపూరి వర ప్రసాద్, దూదేకుల మహమ్మద్ రఫీని అరెస్టు చేశారు. వీరి నుంచి 12 నకిలీ పాసుపుస్తకాలు, 5 టైటిల్ డీడ్ బుక్కులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ అక్రమాలపై 2023లో అప్పటి సంజామల తహసీల్దార్ మల్లికార్జునరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న బషీర్ అహ్మద్, సంజామల గ్రామానికి చెందిన ఉపేంద్ర నకిలీ పాసు పుస్తకాలు తయారు చేసి, లేని భూమిని ఉన్నట్లుగా పేరుసోముల, గిద్దలూరు, ఆర్ లింగందిన్నె, ముదిగేడు ప్రాంతాల్లో నకిలీ పాసుబుక్కులు రూపొందించారు. కొత్త సర్వే నంబర్లు సృష్టించి 55 మందికి నకిలీ పాసుబుక్కులు ఇచ్చి ఆన్ లైన్లో ఎక్కించినారు. ఒక్కొక్కరికి 5 ఎకరాలు చొప్పున కేటాయించినట్లు పాస్ బుక్కులు తయాలరు చేసి ఒక్కొక్కరి నుంచి రూ. 30 వేలు తీసుకున్నారు. వీరిలో సుమారు 49 మంది వేరు వేరు బ్యాంకులలో లోను కూడా సుమారు రూ.80 లక్షలు తీసుకున్నారు. 2018లో అప్పటి తహసీల్దార్ ఎద్దుల ఎలిజిబెత్ ఆన్ లైన్లో అప్రూవల్ చేసినట్లు తెలిసిందన్నారు. 06 సర్వే నంబర్లు సృష్టించి 321.83 ఎకరాలు లేని భూమిని ఉన్నదిగా చూపించి 67 మందికి ఆన్ లైన్లో ఎక్కించినారు, 55 మందికి పాస్ బుక్ లు ఇచ్చినట్లు వివరించారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

భారత జాతీయ పతాక నేపథ్యం

20వ శతాబ్దం ప్రారంభంలో స్వాతంత్ర్యోద్యమం బాగా ఊపందుకున్నప్పుడు జాతీయోద్యమ స్ఫూర్తిని, లక్ష్యాలను ప్రతిబింబించే జాతీయ పతాకం అవసరమైంది. 1904లో వివేకానందుడి శిష్యురాలైన ఐరిష్ వనిత సోదరి నివేదిత భారతదేశపు మొట్టమొదటి పతాకాన్ని రూపొందించింది. ఇది పసుపు, ఎరుపు రంగుల్లో ఉన్న జెండా. జెండా మధ్య భాగంలో వజ్రాయుధం, తెల్ల తామర గుర్తులున్నాయి. "(భారత) మాతకు వందనం" అనే అర్థం వచ్చే బెంగాలీ మాటలు (వందేమాతరం)" ఆ జెండా మీదున్నాయి. ఎరుపు స్వాతంత్ర్య పోరాటానికి, పసుపు విజయానికి, తెల్లతామర స్వచ్ఛతకు చిహ్నాలు. 1907 లో మేడం భికాజీ కామా ఎగరేసిన జండా మొట్ట మొదటి త్రివర్ణ పతాకం1905లో జరిగిన బెంగాల్ విభజనను వ్యతిరేకిస్తూ జరిగిన ఒక నిరసన ప్రదర్శనలో 1906 ఆగష్టు7 న కలకత్తాలోని పార్శీబగాన్ స్క్వేర్లో శచీంద్ర ప్రసాద్ బోస్ చే ఆవిష్కరించ బడింది. ఈ పతాకాన్ని "కలకత్తా పతాకం" అంటారు. ఈ పతాకంలో సమాన వెడల్పుతో అడ్డంగా మూడు పట్టీలున్నాయి: పైన నారింజ రంగు, మధ్యలో పసుపుపచ్చ, క్రింద ఆకుపచ్చ. పైపట్టీ మీద సగం విచ్చుకున్న ఎనిమిది తామర పూలు, క్రింది పట్టీ మీద నెలవంక, మధ్యలో దేవనాగరి లిపిలో "వందేమాతరం" అనే అక్షరాలు ఉన్నాయి. 1917 లో హోంరూల్ ఉద్యమంలో వాడిన జండా, 1907 ఆగష్టు 22 న మేడం భికాజీ కామా జర్మనీ లోని స్టుట్‌గార్ట్ లో మరో జండాను ఎగరేసింది. ఈ జండాలో పైన ఆకుపచ్చ, మధ్యన కాషాయం, అడుగున ఎరుపు రంగులు ఉన్నాయి. ఇందులో ఆకుపచ్చ ఇస్లాముకు, కాషాయం హిందూ, బౌద్ధాలకు సూచికలు. ఆకుపచ్చ పట్టీలో బ్రిటిషు భారతంలోని 8 ప్రావిన్సులకు గుర్తుగా 8 పద్మాలు ఉన్నాయి. మధ్యనున్న కాషాయ పట్టీలో దేవనాగరి లిపిలో వందేమాతరం రాసి ఉంది. అడుగున ఉన్న పట్టీలో స్థంభానికి దగ్గరగా నెలవంక, రెండో చివర సూర్యుడు ఉన్నాయి. ఈ జండాను భికాజీ కామా, వీర సావర్కార్, శ్యాంజీ కృష్ణ వర్మలు కలిసి తయారు చేసారు. మొదటి ప్రపంచ యుద్ధం మొదలయ్యాక, బెర్లిన్ కమిటీలోని భారతీయ విప్లవకారులు దీన్ని స్వీకరించాక, ఈ జండా బెర్లిన్ కమిటీ జండాగా పేరు పొందింది. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో మెసొపొటేమియాలో ఈ జండాను విస్తృతంగా ఉపయోగించారు. గదర్ పార్టీ జండాను కూడా అమెరికాలో భారతీయ చిహ్నంగా కొన్నాళ్ళు ఉపయోగించారు. 1917లో తిలక్, అనీబిసెంట్లు హోంరూల్ ఉద్యమంలో ఐదు ఎరుపు, నాలుగు ఆకుపచ్చని అడ్డపట్టీలు గల ఇంకొక జెండాను వాడారు. జెండా పైభాగంలో ఎడమవైపు తాము కోరిన డొమినియన్ హోదాకు సూచికగా యూనియన్ జాక్ గుర్తు, కుడివైపు తార-నెలవంక గుర్తులను వాడారు. దానికి దిగువన హిందువులకు పవిత్రమైన సప్తర్షి మండలానికి గుర్తుగా ఏడు నక్షత్రాలున్నాయి. యూనియన్ జాక్ ఉండడం వల్లనేమో ఇది జనామోదం పొందలేకపోయింది. 1916లో మచిలీపట్నానికి చెందిన పింగళి వెంకయ్య ఒక జాతీయ పతాకాన్ని రూపొందించే ప్రయత్నం చేశాడు. ఆయన ప్రయత్నాన్ని గుర్తించిన ఉమర్ సుభాని, ఎస్.బి.బొమ్మన్‌జీ ఇండియన్ నేషనల్ ఫ్లాగ్ మిషన్ ను ఏర్పాటుచేశారు. వెంకయ్య తాను రూపొందించిన పతాకాన్ని గాంధీజీకి చూపించగా, ఆయన దాంట్లో భారతదేశానికీ, దేశం తానెదుర్కొంటున్న సమస్యలనుంచి విముక్తి పొందడానికీ చిహ్నంగా నిలిచిన చరఖా (రాట్నము)ను చేర్చమని సలహా ఇచ్చాడు. నిరాడంబరమైన రాట్నము గాంధీజీ నేతృత్వంలో భారతదేశ ఆర్థిక పునరుత్థానానికి ప్రతీకగా నిలిచింది. పింగళి వెంకయ్య గాంధీ సూచన ప్రకారం ఎరుపు-ఆకుపచ్చ రంగు పట్టీలమీద రాట్నము గుర్తును రూపొందించి చూపాడు. ఐతే అది అన్నిమతాలకూ ప్రాతినిధ్యం వహించేలా లేదని గాంధీ దాన్ని తిరస్కరించాడు. గాంధీ ఆలోచనలకు అనుగుణంగా ఇంకొక త్రివర్ణపతాకం పైనుంచి క్రిందకు వరుసగా తెలుపు, ఆకుపచ్చ, ఎరుపుపట్టీలతో, మూడు పట్టీలమీదుగా ఒకే పెద్ద రాట్నము గుర్తుతో రూపొందించ బడింది. ఆ మూడు పట్టీలు మైనారిటీ మతాలు, ముస్లిం, హిందూ మతాలకు సూచికలు. ఇది అప్పటి బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యపోరాటం సాగిస్తోన్న ఐర్లాండు పతాకాన్ని పోలి ఉంది. ఈ పతాకాన్ని అహమ్మదాబాదు కాంగ్రెసు సమావేశంలో ఆవిష్కరించారు. ఇది కాంగ్రెసు అధికార పతాకం కాకపోయినా జాతీయోద్యమంలో ఎక్కువగా వాడారు. ఐతే ఆ జెండాలో మతాలకు చిహ్నాలుండడం చాలామందికి నచ్చలేదు. 1924లో కలకత్తాలో సమావేశమైన ఆలిండియా కాంగ్రెస్ హిందువులకు చిహ్నాలుగా కాషాయ రంగును, గదను చేర్చాలని కోరింది. అదే సంవత్సరం హిందూ యోగుల, ముస్లిం ఫకీర్ల-దర్వేషీల వైరాగ్యానికి చిహ్నమైన జేగురు రంగును చేర్చాలనే ప్రతిపాదన కూడా వచ్చింది. సికు?లు తమ మత చిహ్నంగా పసుపురంగును కూడా చేర్చాలని, లేనట్లైతే మతపరమైన సూచికలను పూర్తిగా తొలగించాలని కోరారు. భారత దేశంలో అతిపెద్ద రాజకీయ వేదికగా ఉన్న భారత జాతీయ కాంగ్రెసు 1921లో తెలుపు, ఆకుపచ్చ, ఎరుపు రంగులతో అనధికారికంగా ఒక పతాకాన్ని రూపొందించుకొంది. ఎరుపు హిందూ మతానికి, ఆకుపచ్చ ఇస్లాం మతానికి, తెలుపు ఇతర మతాలకు సూచికలు. కాంగ్రెసు 1931లో కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులతో, మధ్యలో రాట్నము బొమ్మగల పతాకాన్ని తన అధికారిక పతాకంగా స్వీకరించింది. ఈ పతాకంలో ఎటువంటి మతపరమైన ప్రతీకలూ లేవు. 1931లో సూచించబడిన జెండా ఈ పరిణామాల మధ్య కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 1931 ఏప్రిల్ 2న ఈ వివాదాలను పరిష్కరించడానికి ఏడుగురు సభ్యులతో ఫ్లాగ్ కమిటీని నియమించింది. "జెండాలోని మూడు రంగులూ మతాలనుద్దేశించినవే కాబట్టి అభ్యంతరకరమైనవేనని" కమిటీ తీర్మానించింది. ఫలితంగా పూర్తిగా ఎర్రమట్టిరంగులో, పైభాగాన రాట్నము గుర్తుతో ఒక కొత్త జెండా తయారైంది. దీన్ని ఫ్లాగ్ కమిటీ ఆమోదించినా ఇది కూడా మతపరమైన భావజాలాన్నే సూచిస్తోందనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆమోదించలేదు. 1931లో, పింగళి వెంకయ్య రూపకల్పన చేసి, 1923లో మొదట ఎగిరిన స్వరాజ్ పతాకం అని పేరున్న భారత జాతీయ కాంగ్రెస్ పతాకం భారత జాతీయ పతాకానికి ఆధారం. రెండవ ప్రపంచ యుద్ధంలో ఆజాద్ హింద్ ఫౌజ్ వాడిన జెండా, అదే సమయంలో ఇండియన్ నేషనల్ ఆర్మీ ఈ పతాకాన్ని స్వల్ప మార్పులతో - చరఖా స్థానంలో "ఆజాద్ హింద్" అన్న అక్షరాలు, ముందుకు దూకుతున్న పులి బొమ్మతో - వాడుకొంది. ఈ మార్పులు గాంధీ అహింసాయుత పద్ధతులకు, సుభాష్ చంద్ర బోస్ వీరోచిత పద్ధతులకు గల తేడాను ప్రతిబింబిస్తాయి. ఈ త్రివర్ణపతాకం భారత దేశపు గడ్డమీద మొదటి సారిగా బోస్ చేత మణిపూరులో ఆవిష్కరించ బడింది. స్వతంత్ర భారతదేశ జాతీయ పతాకాన్ని నిర్ణయించడానికి రాజ్యాంగసభ, 1947 జూన్ 23న బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, కె.ఎం.పణిక్కర్, సరోజినీ నాయుడు, రాజాజీ, కె.ఎం.మున్షీ, బి.ఆర్.అంబేద్కర్ లతో ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ 1947 జూలై 14న కాంగ్రెస్ పతాకాన్నే అన్ని పార్టీలకు, మతాలకు ఆమోదయోగ్యమయ్యే మార్పులతో జాతీయపతాకంగా స్వీకరించాలని నిర్ణయించింది. దాంట్లో మతపరమైన సూచికలేవీ ఉండరాదని తీర్మానించింది. 1947 ఆగస్టులో భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి కొన్నిరోజుల ముందు ఏర్పాటైన రాజ్యాంగసభ, కాంగ్రెస్ పార్టీ పతాకాన్నే అన్ని పార్టీలకు, అన్ని మతాలవారికి ఆమోదయోగ్యమైన మార్పులు చేసి జాతీయపతాకంగా స్వీకరించడానికి నిర్ణయించింది. అన్నిటికంటే ముఖ్యమైన మార్పు రాట్నము స్థానంలో అశోకచక్రాన్ని చేర్చడం. చరఖా స్థానంలో సారనాథ్ స్థూపంలోని ధర్మచక్రాన్ని చేర్చారు. 1947 జూలై 22న భారత రాజ్యాంగ పరిషత్ సమావేశంలో ప్రస్తుతం ఉన్న రూపంలో ఆమోదం పొందింది. ఈ కొత్త పతాకాన్ని స్వతంత్ర భారత జాతీయ పతాకంగా ఉద్వేగ భరిత వాతావరణంలో 1947 ఆగష్టు 15 నాడు ఆవిష్కరించారు.

# కూటమి ప్రభుత్వంతోనే బలిజలకు న్యాయం

మనగళం, కర్నూలు సిటీ : బలిజలకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వానికి కర్నూలు బలిజ సంఘం తరఫున నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నామినేటెడ్ పదవులు పొందిన మైలేరి సురేఖ, యుద్ధం వెంకట రమణలకు ఘన సన్మానం చేశారు. కర్నూలు నగరంలోని డివిఆర్ హోటల్‌లో రాయల్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (రోపా) ఆధ్వర్యంలో బలిజల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సమావేశంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డు నూతన చైర్మన్ మైలేరి మల్లయ్య సతీమణి మైలేరి సురేఖ, ఉలిందకొండ సింగిల్ విండో చైర్మన్ యుద్ధం వెంకట రమణను ఘనంగా సన్మానించారు.




ఈ సందర్భంగా బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు కోనేటి చంద్రబాబు, అహోబిల బలిజ నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్, రోపా అధ్యక్షులు చింతలపల్లి రామకృష్ణ, జనరల్ సెక్రటరీ కోనేటి వెంకటేశ్వర్లు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంలో బలిజలు కీలక పాత్ర పోషించారు. జనాభా ప్రకారం నామినేటెడ్ పదవుల్లో మరింత ప్రాధాన్యం కల్పించాలి" అని పేర్కొన్నారు. నామినేటెడ్ పదవుల కేటాయింపులో సహకరించిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి గారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర నాయకులు చింతా సురేష్, జవ్వాజి రేఖ, పసుపల పవన్ కుమార్, కొణిదెల శ్రీనివాస్, పూజల రాము, కొండా విజయ్, జిల్లా బలిజ సంఘం నేతలు అంచ పెద్ద స్వామి, కొట్టే చెన్నయ్య, బిఎ శ్రీనివాసరావు, దంతెల రమణ, యుద్ధం శ్రీకాంత్, తుళువ గోపాల్, రామనాథ్, బాలరాజు, సుబ్రమణ్యం, బత్తుల గంగాధర్, గన్నపురెడ్డి శ్రీనివాస్, మధుసూదన్ రావు, మణికంఠ హోమ్స్ లక్ష్మీ నారాయణ, బీఎస్ఎన్ఎల్ ఆంజనేయులు, బుర్రా చంద్రమోహన్, లక్ష్మీ నారాయణ, సహదేవుడు, మురలీ మోహన్, శైలేష్, అమర్, శేషు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల గత సమ్మె కాల ఒప్పంద జీవోలను విడుదల చేయాలని, గ్రాజువిటీ, పెన్షన్, పర్మినెంట్ చేయాలని, కోరుతూ గూడూరులో పారిశుద్ధ్య కార్మికులు సమ్మె

మన గళం గూడూరు: కర్నూలు జిల్లా గూడూరు పట్టణంలో మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల గత సమ్మె కాల ఒప్పంద జీవోలను విడుదల చేయాలని, గ్రాజువిటీ, పెన్షన్, పర్మినెంట్ చేయాలని, కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గూడూరులో పారిశుధ్య కార్మికులు సమ్మె చేయడం జరిగింది,, గూడూరులో మున్సిపల్ పరిషత్ కార్మికుల ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి జే, మోహన్, మున్సిపల్ పరిశుద్ధ కార్మిక సంఘం నాయకులు శాంతన్న, మనోహరమ్మలు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పారిశుధ్య కార్మికులకు గ్రాట్యూటీ, పెన్షన్ సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారని, పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తెచ్చిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వల్ల నేడు కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేయుచున్నారని, మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు గతంలో 17 రోజులు సమ్మె చేస్తే అధికారులు కార్మికులతో ఒప్పందాలు చేసుకోవడం జరిగిందని, కానీ చేసుకున్న ఒప్పందాలను జీవుల రూపంలో ఇప్పటిదాకా విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని, ఆ ఒప్పందాలలో కార్మికులు 60 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు పనిచేసిన వారిని ఎటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా అర్థాంతరంగా ఇంటికి పంపిస్తున్నారని, 60 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు గత సమ్మెలో ఒప్పందం చేసుకోవడం జరిగిందని కానీ ఆ జీవోను విడుదల చేయకపోవడంతో ఈరోజు కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని, అదేవిధంగా ఆప్కాస్ ను రద్దు చేసి మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు ప్రైవేటు వాళ్లకు అప్పజెప్పాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తున్నదని, ప్రైవేటు ఏజెన్సీలు వస్తే మున్సిపల్ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, అందుకే ఆప్కాసన రద్దు చేసిన మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, తమ ప్రాణాలకు పణంగా పెట్టి పట్టణాలను శుభ్రం చేస్తూ పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల పై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని తక్షణమే రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పందించి పారిశుధ్య కార్మికులకు గ్రాజువిటీ, పెన్షన్, సౌకర్యం కల్పించాలని, 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాల సర్వీసు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ మృతి చెందిన కుటుంబాలకు ఉపాధి కల్పించే విధంగా వారసత్వ హక్కు కల్పించాలని, వారు కోరారు రాష్ట్ర ప్రభుత్వం ,నిర్లక్ష్యం వహిస్తే పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ పారిశుద్ధ కార్మికులు గుంతన్న, గ్రెసమ్మ, గోపాల్, వెంకటేశ్వరమ్మ, లక్ష్మీదేవి, అచ్చమ్మ, సూర్య శేఖర్, వెంకటేశ్వర్లు, దాసు, రాజు, శేఖర్, మల్లేశ్వరి, తదితర కార్మికులు పాల్గొన్నారు




# అర్హులైన పేదలందరికీ పెన్షన్లు ఇవ్వాలి

మనగళం, కర్నూలు సిటీ: అర్హులైన పేదలందరికీ వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ అలివేలమ్మ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కు వీకర్ సెక్షన్ కాలనీలోని పేదలతో కలిసి ఆమె వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుపేదలకు వృద్ధాప్య వితంతు పలు రకాల పెన్షన్లను మంజూరు చేయడంలో అలసత్వం వహిస్తుందన్నారు. గత ప్రభుత్వం హాయం నుండి ఇప్పటివరకు అనేకమంది పేదలు అర్హత కలిగినప్పటికీ పెన్షన్లు మాత్రం మంజూరు కావడం లేదన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలన పేరుతో ప్రజల్లోకి వచ్చి ఊదరగొట్టు ప్రచారం చేసుకుంటుదన్నారు . అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆమె జిల్లా కలెక్టర్ ను కోరారు.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

మనగళం శ్రీశైలం లోకకల్యాణం కోసం కృత్తికా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు (20.07.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.



# కలెక్టర్ కు సర్పంచ్ ల వినతి

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరూపాక్షి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు వినతి పత్రం అందజేశారు. 15వ ఆర్థిక సంవత్సరం నిధులను కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. నిధులు లేనందున గ్రామాలలో కనీస మౌలిక వసతులు కల్పించలేకపోతున్నామని విన్నవించారు.



# పల్లకీ ఉత్సవం



మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (20.07.2025) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.

# విద్యార్థిని వెన్నెలకు న్యాయం చేసిన బిట్స్ కాలేజీ యాజమాన్యం

మనగళం, కర్నూలు సిటీ: ప్రమాదానికి గురైన విద్యార్థిని వెన్నెలకు న్యాయం చేసిన బిట్స్ కాలేజీ యాజమాన్యం అభినందనీయమని ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం బిట్స్ కాలేజీ లో చదువుచున్న విద్యార్థిని వెన్నెల బెంగుళూరులోని స్టవ్ క్రాఫ్ట్ కంపెనీలో ఇంటర్న్‌షిప్ కు చేరడం జరిగిందన్నారు. కంపెనీ విధుల్లో వున్న వెన్నెల అకస్మాత్తుగా ప్రమాదానికి గురై తన కుడి చేతి యొక్క మూడు వేళ్ళు కట్ అయ్యాయి. బిట్స్ కాలేజీ యాజమాన్యం ఇంటర్న్‌షిప్ కు పంపే విద్యార్థుల పట్ల జాగ్రత్తలు తీసుకోలేదని ప్రమాదానికి గురైన విద్యార్థిని వెన్నెల తల్లిదండ్రులు, ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక, ఎమ్మార్పీఎస్, జైభీమ్ ఆర్మీలు కలసి చిన్నటేకూర్ నందు గల బిట్స్ కాలేజీ ముందు 15.7.2025 వ తేదీన ధర్నా చేపట్టారు. ధర్నా అనంతరం కాలేజీ యాజమాన్యం చర్చలు జరిపి విద్యార్థిని వెన్నెలకు న్యాయం చేస్తామని తెలిపారు. విద్యార్థిని వెన్నెలకు 7,50,000 రూపాయలు నష్టపరిహారం, ఇంటర్న్‌షిప్ కు వెళ్ళిన కంపెనీలో ఉద్యోగ అవకాశం, సర్జరీ ఖర్చు, చదువు పూర్తి చేసే వరకు ఎలాంటి ఫీజులు వసూలు చేయమని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ మేరకు మొదటి దఫాలుగా రూ. 2,50,000 రూపాయల చెక్కును వెన్నెల కు బిట్స్ కాలేజీ యాజమాన్యం అందజేయడంతో నాయకులు అభినందనలు తెలిపారు



# రెవెన్యూ, రీసర్వే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించండి

– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

మనగళం, నంద్యాల: ప్రజల అర్జీల పరిష్కారంలో అలసత్వం చూపకుండా.. మెరుగైన రీతిలో నాణ్యతగా పరిష్కరించి అర్జీదారులు సంతృప్తి చెందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డీఆర్ఓ రాము నాయక్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ, రీసర్వే అంశాలపై ఎక్కువ శాతం ఫిర్యాదులు రావడం జరుగుతుందని అందుకు ఆర్డీఓలు, తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఆర్డీఓలు ప్రతి రోజూ తహసీల్దార్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించేలా చూడాలన్నారు. రీఓపెన్, గడువులోపల అర్జీలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమీక్ష చేయడం జరుగుతుందని, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని హెచ్చరించారు.

పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని దరఖాస్తులు

1. రుద్రవరం మండలం, చిన్న కంబళూరు గ్రామస్తుడు దివ్యాంగుడైన ఎన్.సుధాకర్.. సర్వే నంబర్ 270/2 విస్తీర్ణంలో 3 ఎకరాల పొలమును కొందరు నకిలీ పట్టాలతో ఆక్రమించారని, సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

2. గోస్పాడు మండలం జిల్లెల గ్రామ వాస్తవ్యులైన తులసిశ్వర్ రెడ్డి తన పట్టా భూమిని ఫ్రీహోల్డ్ నుండి తొలగించాలని కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.



ఇంకా ఈ కార్యక్రమంలో 168 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. సదురు సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# శ్రీశైల దేవస్థానం ఈవో కీలక నిర్ణయం



మనగళం శ్రీశైలం : శ్రీశైల దేవస్థానం ఈవో కీలక నిర్ణయం తీసుకున్నారు. దేవస్థానం కార్యకలాపాలపై నిఘా ఉంచడానికి మరియు ఆడిటింగ్ నిర్వహించడానికి ఒక విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ముగ్గురు సభ్యులు ఉంటారు. ఈ కమిటీలోని సభ్యులు ప్రతి నెలా దేవస్థానం కార్యకలాపాలపై సమగ్ర నిఘా ఉంచి, ఆడిట్ నివేదికను ఈవోకి సమర్పించాలి.

# మల్లన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

– దర్శనానికి క్యూ లైన్లలో వేచివున్న భక్తులు

మనగళం శ్రీశైలం : శ్రీశైలం టెంపుల్: శ్రీశైలంలో వెలసిన శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శ నానికి భక్తులు పోటెత్తారు. సోమవారం ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు శ్రీగిరి చేరుకుని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వేకువ జామున పాతాళగంగలో పుణ్య స్నానాలు ఆచరిం చిన భక్తులు మల్లన్న దర్శనానికి క్యూ లైన్లలో బారులుదీరారు. భక్తుల రద్దీతో ఆలయ క్యూలైన్లు నిండి పోయాయి. వేచి ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, అల్పాహారం, బిస్కెట్లు దేవస్థాన అధికారులు పంపిణీ చేశారు. భక్తుల శివ నామ స్మరణతో శ్రీశైల ఆలయం మారుమోగింది. భక్తుల రద్దీతో క్షేత్ర పురవీధులు కళకళలాడుతున్నాయి.



# రాయలసీమకు ద్రోహం చేసిన జగన్..
# సీమకు ముద్దుబిడ్డ కాదు.. క్యాన్సర్ గడ్డే.!

: ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి

మాజీ సీఎం జగన్ గారిని అగౌరవపరిచారనే వైకాపా నేత బుట్టా రేణుక వ్యాఖ్యలపై ఎమ్మెల్యే బీవీ స్పందించారు. సోమవారం నందవరం లో జరిగిన కుంట జలహారతి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ఇప్పటివరకు ఏ ఒక్కరి గురించి అగౌరవంగా మాట్లాడలేదని తెలిపారు. సీమ ప్రజలను మోసం చేసి, ఇబ్బందులకు గురిచేసి, తమ నీళ్లను, నిధులను, నియామకాలను కొల్లగొట్టిన వ్యక్తి... సీమకు ముద్దుబిడ్డ కాదు.. క్యాన్సర్ గడ్డేనని పునరుద్ఘాటించారు. గతంలో జరిగిన మహానాడులో జగన్ గారెపై హాస్యంగా మాట్లాడితే పగలపడి నవ్వి వైరల్ అయిన ఘనత రేణుకమ్మదని ఎద్దేవా చేశారు. మహిళలను అగౌరవపరిచే, బండబూతులు మాట్లాడే పార్టీలో ఉంటూ నీతివాక్యాలు వల్లించడం మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# సాంస్కృతిక కార్యక్రమాలు

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (20.07.2025) శ్రీబాలానందట్రస్ట్, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, లింగాష్టకం, నమశ్శివాయ, అయిగిరినందిని, తదితర గీతాలకు సౌమ్య, వైష్ణవి, దీక్షిత, వంశీకృష్ణ, మల్లిక, కీర్తన తదితరులు నృత్యప్రదర్శన చేయడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో గాత్ర సహకారాన్ని శ్రీ ప్రకాశ్ రావు కులకర్ణి, మృదంగ సహకారాన్ని శ్రీ చంద్రకాంత్, వయోలిన్ సహకారాన్ని అనిల్కుమార్, ఘటం సహకారాన్ని శ్రీ కౌండిన్యలు అందిస్తున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు




# గర్భధారణల మధ్య అంతరం పాటించిన మహిళలకు ప్రోత్సాహకాలు

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : గర్భధారణల మధ్య తాత్కాలిక, శాశ్వత పద్ధతుల ద్వారా అంతరం పాటించిన వారికి వరల్డ్ పాపులేషన్ డే 2025 సందర్భంగా లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేశామని, వీరికి రూ.5000 చొప్పున ప్రోత్సాహకాలు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియం లో వరల్డ్ పాపులేషన్ డే 2025 – లక్కీ డిప్ ను నిర్వహించి, లబ్ధిదారులను ఎంపిక చేశారు. గర్భధారణల మధ్య అంతరం పాటించిన ఆదోని మున్సిపాలిటీ కి చెందిన ఆయేషా బేగం, బి. ఉమా, జి. మాదేవి, ఆలూరు మండలం, పెద్దుత్తూరు గ్రామానికి చెందిన మాలా మహేశ్వరి, కర్నూలు మున్సిపాలిటీ కి చెందిన సుజాత లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేశారు. వీరందరికీ రూ.5000 చొప్పున ప్రోత్సాహకాలను కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీఎంహెచ్వో డా.శాంతి కళ తదితరులు పాల్గొన్నారు.



## కాటసాని ఓబుల్ రెడ్డిని విచారించిన డిఎస్పి

మన గళండోన్ డోన్ పట్టణంలోని డిఎస్పి కార్యాలయం నందు డిఎస్పి శ్రీనివాసులు సిఐలు ఇంతియాజ్ భాషా, రూరల్ సీఐ సీఎం రాకేష్ కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. డిఎస్పీ మాట్లాడుతూవైఎస్ఆర్ పార్టీకి చెందిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుమారుడు కాటసాని ఓబుల్ రెడ్డి ని బనగానపల్లెలో కూరగాయల మార్కెట్ నందు జరిగిన సంఘటనపై మరియు సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులలో విచారించినట్లు డి.ఎస్.పి మీడియాకు తెలిపారు.



మంగళవారం
22 - 07 - 2025
మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## బి తాండ్రపాడు గ్రామం కర్నూల్ మండలం లో డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

మన గళం కర్నూలు: "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు రాబోయే 4 ఏళ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్ది, ప్రజలకు మరింత సుపరిపాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోంది అని పేర్కొన్నారు ప్రజలు వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు కాలువలు మరియు సిసి రోడ్లు వేయాల్సిందిగా కోరారు ఎమ్మెల్యే స్పందించి గత వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాలలో చేయలేదని దానివల్ల ఈ పరిస్థితి ఏర్పడింది అని చెబుతూ మా కూటమి ప్రభుత్వంలో కచ్చితంగా డ్రైనేజీ కాలువలు మరియు రోడ్లు అన్ని పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బి తాండ్రపాడు గ్రామ సర్పంచ్ మరియు ఎంపీటీసీ టిడిపి నాయకులు,వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## అంగనవాడి హెల్పర్స్ అండ్ యూనియన్ ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలని కోరుతూ ఐసిడి ఎస్ ఆఫీస్ వద్ద ధర్నా

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో అంగనవాడి హెల్పర్స్ అండ్ యూనియన్ ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఐసిడి ఎస్ ఆఫీస్ వద్ద ధర్నా చేయడమైనది ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా అంగనవాడి జిల్లా అధ్యక్షురాలు రేణుకమ్మ సిఐటియు కోడుమూరు మండల కార్యదర్శి జి పి వీరన్న పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ని రద్దు చేయాలి అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి పని భారాన్ని తగ్గించాలని ఫ్రీ స్కూలు బలోపేతానికి చర్యలు చేపట్టాలి అన్ని యాప్లను కలిపి ఒకే యాప్ గా చేయాలి పెన్షన్ సామాజిక భద్రత సదుపాయాలు గ్రాటివిటీ వంటి ఎంతోకాలంగా ఉన్న ఈ డిమాండ్లను పరిష్కరించాలని వారన్నారు ఈ వివిధ డిమాండ్లతో కూడిన





వినతి పత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ మూర్తుజావలికి ఈ సందర్భంగా అందజేశారుఈ ధర్నా కార్యక్రమంలో అంగన్వాడి నాయకురాలుఅరుణ రజియా హైమావతి భ్రమరాంబిక తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల సమస్యలు అధికారులకు పట్టవా

మన గళండోన్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ పాతపేట పాఠశాలలో ఆధ్వర్యంలో సర్వే నిర్వహించగా,ఈ సర్వేలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను వారు డిమాండ్ చేశారు... ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు ప్రవీణ్ గారు, అస్లామ్ గారు, ధనుష్ వారు మాట్లాడుతూ 'డోన్ పట్టణంలో ప్రభుత్వ జడ్పిహెచ్ఎస్ పాఠశాల అసౌకర్యాలకు నిలయంగా మారిందని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు వడ్డించకుండా, ఉడికి ఉడకని అన్నం పెడుతున్నారని, అది తిని విద్యార్థులు కడుపునొప్పి ఇతర ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని, తాగునీటి ట్యాంకులో శుభ్రం చేయక గత రెండు రోజుల కిందట కాకి పడి చనిపోయిందని దుమ్ము దూళి తో కూడిన వాటర్ విద్యార్థులకు ఇస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మరుగుదొడ్ల సమస్య ఉందని సరిగా వాటిని శుభ్రం చేయడం లేదని వారు అన్నారు. మధ్యాహ్నం భోజన సమయంలో విద్యార్థులకు తినడానికి సరైన పరిస్థితి లేక వాన పడితే బురదలో ఉండి తినే పరిస్థితి జడ్పిహెచ్ఎస్ పాతపేట స్కూల్ లో ఉందని, వెంటనే అధికారులు స్పందించి వారి సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.





## భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా ఐటీ కన్వీనర్ అరబోలు వీరేష్ బాబు

మన గళం, డోన్, డోన్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుపివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు, జిల్లా ఇన్చార్జ్ పోతు గుంట రమేష్ నాయుడుఆధ్వర్యంలో సోమవారం ఆరబోలు వీరేశ్ బాబు మీద నమ్మకంతో నంద్యాలజిల్లా ఐటి కన్వీనర్ గా బాధ్యతలు ఇవ్వడం జరిగినది. అలాగే భారతీయ జనతా పార్టీ నాకు ఇచ్చిన పదవిని నేను సమయస్ఫూర్తితో ముందుకు తీసుకువెళ్తానని మనవి చేస్తున్నాను అలాగే నంద్యాల జిల్లా నూతన కమిటీ సభ్యులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదములు నంద్యాల జిల్లా ఐటి కన్వీనర్ అరబోలు వీరేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.



## వైసీపీ పాలనంతా స్కాంల మయం

- స్కాంలు చేయడంలో ప్రథమ స్థానంలో నిలిచిన వైసీపీ నేతలు
- అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే కూటమి సర్కార్ పై నిందలు
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



మనగళం, కర్నూలు సిటీ: గత వైసీపీ పాలన అంతా స్కాంల మయంగా మారిందని, ఒక్కో స్కాం బయటపడు తుంటే ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్కాంలు చేయడంలో వైసీపీ నేతలు దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచారని ఎద్దేవా చేశారు. సోమవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆయన పత్రికల ప్రతినిధు లతో మాట్లాడారు. లిక్కర్ స్కాములో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనయుడు వైసీపీ ఎం.పి మిథున్ రెడ్డి అరెస్టు కావడంపై కొంతమంది వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వం కక్ష సాధింపంటూ కాకమ్మకబుర్లు చెబుతున్నారని, దేశ చరిత్రలో జరిగిన అతిపెద్ద స్కామని సిట్ అధికారులు తమ నివేధికలలోవివరించారని సోమిశెట్టి గుర్తు చేశారు. అది తెలుసుకోలేని మూరు?లు పేర్నినాని, అంబటి రాంబాబు, రోజా వంటి వైసీపీ భజన పరులు సీఎం చంద్రబాబునాయుడు కక్ష సాధింపులకు పాల్పడ్డారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, లిక్కర్ స్కాము అంతాకూడా జగన్ కన్నుసన్నల్లోనే జరిగిందనే విషయం ప్రజలకు తెలిసిపోయిందన్నారు. ఇప్పుడు అరెస్టు అయినవారంతా కేవలం పాత్ర ధారులని, అవినీతి స్కాములన్ని ఒక్కొకటిగా అధికారులు బయటకు తీస్తున్నారని చెప్పారు. ఒక లిక్కర్‌స్కామే కాక గంజాయి, మైనింగ్, ఇసుక భూకుంభకోణం వంటి స్కాముల లో వైసీపీ నేతలు ఒకరికి ఒకరు పోటీ పడి అవినీతికి పాల్పడిన విషయం ఒక్కొకటిగా అధికారులు బయటకు తీస్తున్నారని, త్వరలోనే పేర్ని, అంబటి, రోజా పాపాలపుట్ట కూడా బద్దలవుతుందన్నారు. అందుకోసమే వారు తమ తప్పులను బయటకు రాకుండా ముందు జాగ్రత్తగా కూటమి ప్రభుత్వపై ఎదురు దాడికి దిగుతున్నారని, వారు ఎన్ని కుయుక్తులు చేసినా చట్టం నుంచి తప్పించుకోలేరని స్పష్టం చేశారు. ఒకపక్క జగన్ అక్రమాస్తులు 44వేల కోట్లను ఈడి అటాచ్మెంట్చేసి అరెస్టు చేసి 16 నెలలు జైలులో ఉంచిందని, ప్రస్తుతం బేయిల్ పై బయట ఉన్నవిషయాన్ని వైసీపీ నాయకులు మరిచిపోయినట్లు ఉన్నారని ఎద్దేవా చేశాడు. ఏ నేరం చేయకపోయినా చంద్రబాబునాయుడిని అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో వేస్తే ఆనాడు ఈ నాయకులు ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడి నిజాయితీ ప్రజలకు తెలుసని, ఇందుకు నిదర్శనం గత సార్వత్రికఎన్నికల్లో కూటమికి పట్టం కట్టారని గుర్తు చేశారు. అక్రమాలకు పాల్పడి ఉంటే ఎంతటివారికైనా శిక్ష తప్పదని, ఇప్పటికైనా వైసీపీ నాయకులు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాని ఈ సందర్భంగా సోమిశెట్టి హెచ్చరించారు.

## కోడుమూరు మండలంలో జోరుగా ఉల్లి సాగును సాగు చేస్తున్న రైతన్నలు

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలంలోని రైతన్నలు జోరుగా ఉల్లిసాగును సాగు చేస్తున్నారు. వర్షాలు రావడంతో రైతన్న ఉత్సాహంతో భూదేవిని నమ్ముకుని ఉల్లి నాటకు సిద్ధమయ్యారు. ఉల్లి సాగుకు ఈ ప్రాంతం అనుకూలమైనది. వర్షాధారంగా సాగు చేసే ఈ ప్రాంతంలో రైతులు ఉల్లి నాటు వేసే పనిలో నిమగ్నమయ్యారు ముఖ్యంగా నల్లరేగడి నేలలు ఉన్న వెంకటగిరి గ్రామంలో ఉల్లి సాగు ఎక్కువగా జరుగుతుంది. పంట నారు నాటినప్పటి నుంచి 100 రోజుల్లో కోతకు వస్తుందని, శ్రమకు తగిన ఫలితం ఉంటుందని ఆశతో ఎక్కువమంది రైతులు ఉల్లి సాగుకు మొగ్గు చూపుతున్నారు తక్కువ పంట కాలం ఉన్న ఉల్లి పంటపై రైతులు మండలంలో ఆసక్తి చూపుతున్నారు మార్కెటింగ్ కూడా స్థానికంగానే చేసుకునే అవకాశం ఉండటంతో కోడుమూరు మండలంలో అధికంగా ఉల్లి సాగు చేస్తున్నారు భూదేవి కరుణించి మంచి దిగుబడి నివ్వాలని రైతన్నలందరూ కోరుకుంటున్నారు



## సి బెళగల్ మండలంలో వైయస్ఆర్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమంపై దిశానిర్దేశం

మన గళం సి బెళగల్: కర్నూలు జిల్లా సి బెళగల్ మండలంలో వైయస్సార్సీపి నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందని, సుపరిపాలన అంటూ డ్రామాలు ఆడుతోందని వైయస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ విమర్శించారు. 'బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం మోసాలను, అక్రమ కేసులు, భూ ఆక్రమణలను ఇంటింటికి వివరించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు కోడుమూరు నియోజకవర్గంలోని సి బెళగల్ మండల వైయస్ఆర్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం సోమ వారం డాక్టర్ ఆదిమూలపు సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. 'బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ' రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు సతీష్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా రాజకీయ గురువు మాజీ కుడా చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు సేవ చేయాలని రాజకీయ వచ్చానని వారి వెంటనే ఉంటూ కోడుమూరు నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని ఆయన అన్నారు. గతంలో జరిగిన విధంగా కోడుమూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు ఎలాంటి అన్యాయం జరగకుండా వారికి న్యాయం జరిగే విధంగా నేను ముందుంటానని ఆయన అన్నారు. ఇప్పుడు పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తు పెట్టుకొని మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే వారికి చేయాల్సిన అన్ని పనులు వారికి చేస్తానని



ఆయన హామీ ఇచ్చారు. ఇప్పుడు కూటమి ప్రస్తుత ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడే పరిస్థితిలో లేదని, 'రెడ్‌బుక్ రాజ్యాంగం' నడుస్తోందని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్నా ఒక్క సంక్షేమ, అభివృద్ధి పథకం కూడా పూర్తి చేయలేదన్నారు గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం రూ. 2 లక్షల కోట్లకు పైగా సంక్షేమానికి ఖర్చు చేసిందని గుర్తు చేశారు. చంద్రబాబు పాలనలో సంక్షేమ పథకాలు లేవని, వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి పథకాలను తాము చేసినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు, మాటలకు గ్యారెంటీ లేదని, చంద్రబాబు నాయుడు మోసగాడని అన్నారు. కూటమి పాలనలో చోటు చేసుకున్న అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతి కార్యకర్త, నాయకుడు తీసుకోవాలన్నారు. మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, సర్పంచులు శ్రీనివాస రెడ్డి, పాండు రంగన్న, దస్తగిరి, లోకేష్, ఇమ్మనియేలు, మంత్రాలయం, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ గోవిందా రెడ్డి, వైస్ ఎంపీపీ రఘు, జిల్లా అనుబంధాల నాయకులు నాగేశ్వర రెడ్డి, ఎస్ ఎం భాష, తులసిరెడ్డి,నరసింహారెడ్డి, పులి రాజు, కోడుమూరు నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు నరసింహులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## లాభాల్లో ముగిసిన మార్కెట్లు.. 442 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్..!

మన గళం, : దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ 25వేల ఎగువన ముగిసింది. ఆటో, రియాల్టీ, మెటల్, ప్రైవేట్ బ్యాంకుల షేర్లు రాణించడంతో లాభపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,918.53 పాయింట్ల వద్ద సెన్సెక్స్ లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత సెన్సెక్స్ కాస్త ఒడిదుడుకులను ఎదుర్కొన్నది. చివరలో కొనుగోళ్లతో లాభపడింది. ఇంట్రాడేలో 81,518.66 కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 82,274.03 పాయింట్ల మార్క్‌ను తాకింది. చివరకు 442.62 పాయింట్లు పెరిగి.. 82,200.34 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 122.30 పాయింట్లు పెరిగి 25,090.70 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం పెరగ్గా.. స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిసింది. రంగాలవారీగా చూస్తే ఆటో, క్యాపిటల్ గూడ్స్, ప్రైవేట్ బ్యాంక్, పవర్, రియాల్టీ, మెటల్ 0.5–1 శాతం పెరిగాయి.

# సంక్షేమ గృహాలలో పక్కాగా పారిశుద్ధ్యం ఉండాలి



మనగళం, నంద్యాల: జిల్లాలోని సంక్షేమ గృహాలలో పక్కాగా పారిశుద్ధ్యం నిర్వహణ ఉండాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. లిసోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ఎరువుల అందుబాటు, సంక్షేమ వసతి గృహాల నిర్వహణ, ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, పి 4 పథకం, వర్షాలు, తల్లికి వందనం, సూర్యఘర్, కుక్క కాటు, డెంగ్యూ, డయేరియా, నీటి కాలుష్యం నివారణ, తదితర అంశాలలో అధికారులకు కలెక్టర్ సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో పర్యటిస్తున్న సాంఘిక సంక్షేమ శాఖ మంత్రితో కలిసి స్థానిక వసతి గృహాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి వసతి గృహాల్లో విద్యార్థినిలు పొందుతున్న సౌకర్యాలపై తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు వసతి గృహాల్లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారని పేర్కొన్నారు. అదేవిధంగా స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత జిల్లా అధికారులు వసతి గృహాల బాత్రూమ్స్, వ్యక్తిగత పారిశుద్ధ్యంపై విద్యార్థినిలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఉన్న అంగన్వాడీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను స్పెషల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

అక్రమ నిర్మాణాలకు ఉండకుండా చూడాలి

జిల్లాలో ఎక్కడైనా ఏదేని శాఖకు సంబంధించి అక్రమ నిర్మాణాలు ఉంటే వాటిని తొలగించడానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వాటి నిర్మూలన సమయంలో శాంతి భద్రతలు, మతపరమైన సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం తగు ఆదేశాలు, మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని, ఉన్నతాధికారులను సంప్రదించి నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

పి4 గ్రామ సభలు త్వరితగతిన పూర్తి చేయండి

పి4 బంగారు కుటుంబాలకు చేయూతకు సంబంధించి ఏ గ్రామంలో ఐతే మార్గదర్శులుగా నమోదై ఉంటారో వారి వివరాలు తప్పనిసరిగా మండల స్థాయి అధికారుల వద్ద ఉండాలన్నారు. అదే విధంగా వార్డుల వారీగా వారిని పిలిపించి సమావేశాలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా స్పెషల్ ఆఫీసర్లు ఒక బంగారు కుటుంబాల ఇంటికి వెళ్లి పి4 యాప్ లో వారి వివరాలను నమోదు చేయాలన్నారు. పి4 గ్రామ సభలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 43,021 బంగారు కుటుంబాలుగా నమోదయ్యారని, ఇంకా అర్హులైన వారు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.

వర్షాల పట్ల అప్రమత్తత అవసరం

జిల్లాలో వాతావరణ శాఖ సూచనల మేరకు మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న మట్టి గృహాలకు విఆర్ఓల ద్వారా నోటీసులు అందజేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. రాత్రిళ్లు ఎవ్వరూ సదరు మట్టి గృహాల్లో నిద్ర చేయకుండా విఆర్ఓలు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఎక్కడైనా చెరువు కట్టలు బలహీనంగా ఉంటే వాటిని సరి చేసేందుకు సంబంధిత శాఖ అధికారులు కూడా చర్యలు తీసుకోవాలన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు తల్లికి వందనం అందేలా చూడాలి

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సు కోసం తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. అర్హులైన వారికి సదరు నగదు జమ కావడం లేదని ప్రజా ప్రతినిధులు దగ్గరికి వెళ్లడం జరుగుతోందన్నారు. లేని భూమి ఉన్నట్టు, 4 వీలర్ ట్యాగ్, ఆదాయపు పన్ను కడుతున్నారనే కారణాల వల్ల జమ అవ్వలేదని దృష్టికి వస్తోందన్నారు. అందుకు తహసీల్దార్లు, ఆర్టీఓలు చర్యలు తీసుకోవడంతో పాటు సంబధిత పత్రాలను సచివాలయాల్లో అందజేసేలా ఆయా శాఖల అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా 26 మండలాలలో 26 బ్యాంకులు లబ్ధిదారులకు ఋణాలు మంజూరు చేయడానికి ముందుకు వచ్చాయన్నారు. సదరు లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా వారికి అవగాహన కల్పించి పని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఆర్ఓ రాము నాయక్, ఆర్డీవోలు, ఎస్డీసీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డివిజన్ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బైక్ దొంగల అరెస్ట్



- 23 ద్విచక్ర వాహనాలు,ఆటో స్వాధీనం

మన గళం,కర్నూలు క్రైం : కర్నూలు నగర పరిధిలోని స్థానిక త్రీ టౌన్ పోలీసులు బైక్ దొంగలను అరెస్ట్ చేశారు. సోమవారం త్రీటౌన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో టౌన్ డిఎస్పీ జె.బాబుప్రసాద్ మాట్లాడుతూ

మాట్లాడుతూ కర్నూలు జిల్లా గూడూరు గ్రామానికి చెందిన చంద్రకుమార్ చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుప్రతికి తన బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ పై వచ్చారన్నారు. ఏ.పి.40 డి.యం.5620 నెంబర్ గల ఆ వాహనాన్ని ఎవరో దొంగతనం చేసినట్లుగా ఆయన త్రీ టౌన్ పి.యస్. లో మే 22వ తేదీన ఫిర్యాదు చేశారన్నారు. ఈ నేపథ్యంలో నంద్యాలకు చెందిన షేక్ సుభాన్,షేక్ షాపీర్ భాష, డి.సుధీర్ బాబు, పెనుగొండ సూరప్పలను సోమవారం 6 గంటల సమయంలో నగరంలోని నంద్యాల చెక్ పోస్ట్ సమీపంలో ఉన్న మధులోక్ బార్ వద్ద అరెస్ట్ చేసి, వారి నుంచి 23 ద్విచక్ర వాహనాలను, ఓ ఆటోను, 2 నకిలీ పోలీస్ ఎన్.ఓ.సి.లను, మరికొన్నినకిలీ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విచారణ జరిగిన క్రమాన్ని ఆయన వివరిస్తూ

సదరు ముద్దాయిల గురించి విచారించగా షేక్ షాపీర్ బాష అను ముద్దాయి డి. సుధీర్ బాబు కు సుమారు 150 డూప్లికేట్ ఆర్.సి.లు, పోలీస్ ఎన్.ఓ.సి.లు చేసి ఇచ్చాడన్నారు. పెనుగొండ సూరప్ప డోన్ ఐటిఐ కాలేజీ లో పని చేస్తూ, సుమారు 500 ఫేక్ ట్రేడ్ ఐటిఐ సర్టిఫికెట్ లను షేక్ షాపీర్ బాష ద్వారా చేయించుకున్నాడన్నారు. షేక్ సుబాన్ అను ముద్దాయి సుమారు 50 డూప్లికేట్ ఆర్.సి.లను షేక్ షాపీర్ బాష ద్వారా చేయించుకున్నాడన్నారు. అంతే కాకా షేక్ షాపీర్ బాష, షేక్ సుబాన్ ఫేస్ బుక్ లో పి.వి.సి. చీప్ కార్డ్స్ అవైలబుల్ హియర్ అని యాడ్ ఇచ్చారన్నారు. ఆ యాడ్ ను ఇండియాలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, డిల్లీ, మహారాష్ట్ర, పుదుచెర్రీ , కేరళ మరియు హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, ఓరిస్సా, గుజారాత్ వాళ్ళు చూసి అక్కడి ఆర్.టి.ఓ. బ్రోకర్స్ షాపీర్ , సుభాన్ ల వాట్సాప్ యాప్ నంబర్స్ కు డేటా పంపిస్తే,షాపీర్, సుభాన్ లు డూప్లికేట్ ఆర్.సి. లు తయారు చేసి వాటిని కొరియర్ లేదా పోస్ట్ ద్వారా పంపించేవారన్నారు. ఈ రికవరీలో పాల్గొన్న కర్నూలు 3 టౌన్ సిఐ పి.శేషయ్య, నాగ శేఖర్, ఎస్ఐ చంద్ర, మల్లికార్జున, అంజనప్ప, రెహమాన్ మరియు వారి సిబ్బంది హెచ్.సి. 2619 శ్రీనివాసులు,పి.సి. 1522 జె. శేఖర్,పి.సి.3352 ఎన్. చంద్రబాబు నాయుడు, పి.సి. 3870, వి.కిరణ్ కుమార్, పి.సి. 3588 మహేష్ పి.సి. 3432 కె.పరమేశ్వరుడు,పి.సి. 2032 వీర బాబు లను డిఎస్పీ అభినందించారు.

# జగన్..సీమ ముద్దు బిడ్డ కాదు

- ఓ..క్యాన్సర్ గడ్డ - ఎమ్మెల్యే డాక్టర్ బి.వి.జయ నాగేశ్వర రెడ్డి




మన గళం,ఎమ్మిగనూరు : మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి రాయలసీమ ముద్దు బిడ్డ కాదని, సీమకు పట్టిన ఓ క్యాన్సర్ గడ్డ అని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి.జయనాగేశ్వర రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీ.యం.చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేలను ఏ విధంగా సంబోధిస్తారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. గుండ్రేవుల, వేదవతి,తదితర ప్రాజెక్టులను తీసుకువస్తే రివర్స్ టెండరింగ్ అంటూ రాజకీయం చేసిందెవరో ప్రజలందరికీ తెలుసని, అలాంటిది గౌరవం అంటూ వైకాపా నాయకురాలు బుట్టా రేణుక మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. వైనాట్ 175 అన్న వారిని కేవలం 11 సీట్లకు పరిమితం చేసినా ఆ పార్టీ వారికి బుద్ధి రాలేదని ఆయన విమర్శించారు.

# కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

- మంత్రి టీజీ భరత్ జ- కోస్ట గ్రామంలో పర్యటించిన మంత్రి
- ప్రజలను కలిసి ఏడాదిలో చేసిన మంచి పనులు వివరించిన టీజీ

మనగళం, ప్రత్యేక ప్రతినిధి: తమ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో రాష్ట్రంలోని ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలంలోని కోస్ట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే నడుకుడిది ఈశ్వర్ రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ఏడాదిలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మహిళలతో మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకున్నారు. ఇదే సమయంలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని అడిగారు. అనంతరం మంత్రి టీజీ మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిపాలన సాగిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమం చేపట్టి.. ఏడాదిలో చేసిన మంచిని వివరిస్తున్నామన్నారు. కోస్ట గ్రామంలో ప్రజల వద్దకు వెళుతుంటే ఘనంగా స్వాగతం చెబుతున్నారన్నారు. ప్రజల స్పందన చూస్తుంటే తమ పాలనలో ఎంత హ్యాపీగాఉన్నారో స్పష్టంగా తెలుస్తోందన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే అన్ని శాఖల్లో కలిపి రాష్ట్రానికి తొమ్మిదిన్నర లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని మంత్రి తెలిపారు. ఐదేళ్లలో భారీగా పెట్టుబడులు వస్తాయన్నారు. తమ ప్రభుత్వం మరో రెండు దశాబ్దాల పాటు అధికారంలో ఉండాలన్నారు. అప్పుడే ఏపీ దేశంలోనే బెస్ట్ స్టేట్ అవుతుందన్నారు. ప్రజలకు చేసిన మంచి చెప్పడమే కాకుండా తమను ఆశీర్వదించాలని కోరుతున్నట్లు ఆయన చెప్పారు. ఎమ్మెల్యే నడికుడితి ఈశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో రాష్ట్రం అభివృద్ధి లో ముందుకు వెళుతుందన్నారు. తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏ ఇంటికి వెళ్లినా ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు కలిశెట్టి సూర్యనారాయణ, లంక శ్యామలారావు, జగన్నాథం నాయుడు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



# అచ్యుతానందన్ మృతి తీరనిలోటు



మనగళం, కర్నూలు సిటీ : సీపీఎం అగ్రనేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి వీఎస్ అచ్యుతానందన్ మృతి పార్టీతోపాటు దేశవ్యాప్త ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక కార్మిక కర్షక భవన్ వద్ద సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీఎస్ అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలవేసి సంతాపం తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి రాముడు అధ్యక్షతన జరిగిన సంతాప కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే వెంకటేశ్వర్లు, యండి ఆనంద్ బాబు, ఎండి అంజిబాబు మాట్లాడారు. కేరళలో అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకున్ని కోల్పోవడం బాధాకరమన్నారు. 2006 -11 వరకు కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, మూడు దపాలు ప్రతిపక్ష నాయకుడిగా కేరళ ప్రజానీకానికి సేవలందించారన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ జూలై 21న తన 101 సంవత్సరాల వయసులో మరణించారన్నారు. అచ్యుతానందన్ ఉద్యమ స్ఫూర్తితో తిరోగమన విధానాలకు వ్యతిరేకంగా, ప్రజలకు మరింత అంకితభావంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు గురుశేఖర్, న్యూ సిటీ కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ సాయిబాబా, నరసింహులు, సుధాకరప్ప, ప్రభాకర్, సీనియర్ నాయకులు పార్వతయ్య, నగర నాయకులు యేసు రాజు, అబ్దుల్లా, సాయి ఉదయ్, యోగి, హుస్సేన్ వలి, సివి వర్మ, రమణ గౌడ్, సుధాకర్, షంషీర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంగారంపై లోన్ తీసుకోవాలనుకుంటున్నారా..

మనగళం, : మన దేశంలో బంగారు ఆభరణాలకు ఎంతో క్రేజ్ ఉంది. అందుకే ధర ఎక్కువైనా బంగారం కొనుగోళ్లు భారీగా సాగుతున్నాయి. అయితే బంగారం ఆభరణాలుగా మాత్రమే కాకుండా డబ్బు అత్యవసరమైనప్పుడు తాకట్టుకు కూడా ఉపయోగపడుతుంది. అయితే బంగారాన్ని తాకట్టు పెట్టి రుణం తీసుకునేటప్పుడు కొన్ని విషయాలు తప్పక తెలుసుకోవాలని, లేదంటే నష్టపోవాల్సి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. మరి ఆ విషయాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

బంగారంపై ఎంతవరకు రుణం పొందవచ్చు..?

బంగారం విలువ ఆధారంగా దానిపై రుణం ఇస్తారు. దాన్నే లోన్ టు వాల్యూ నిష్పత్తి అంటారు. అంటే బంగారం మొత్తం విలువలో ఎంత శాతం రుణంగా ఇస్తారో అదే లోన్ టూ వాల్యూ అన్నమాట. ఆర్బీఐ నిబంధనల ప్రకారం ఈ నిష్పత్తి గరిష్ఠంగా 75 శాతం వరకు ఉండవచ్చు. అంటే మీ బంగారం విలువ రూ.లక్ష అయితే, మీరు గరిష్ఠంగా రూ.75 వేల వరకు రుణం పొందవచ్చు. బంగారం విలువను దాని స్వచ్ఛత, బరువు ఆధారంగా నిర్ణయిస్తారు. సాధారణంగా బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు గత 30 రోజుల్లో ఇండియా బులియన్ అండ్ జ్యుయెలర్స్ అసోసియేషన్ విడుదల చేసిన సగటు రేటు ఆధారంగా బంగారం ధరను నిర్ణయిస్తాయి.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310